# Second Round of Foreign Office Consultations between India and Cuba

June 28, 2022

---

# భారత్, క్యూబా విదేశాంగ శాఖ కార్యాలయాల మధ్య రెండో విడత చర్చలు

జూన్ 28, 2022

భారత్, క్యూబా విదేశాంగ శాఖ కార్యాలయాల మధ్య చర్చలకు (ఎఫ్‌వోసీ – FOC) సంబంధించి 2వ విడత సంప్రదింపులు 2022 జూన్ 27న హవానాలో నిర్వహించబడ్డాయి. భారత బృందానికి కార్యదర్శి (తూర్పు) శ్రీ సౌరభ్ కుమార్, క్యూబా బృందానికి విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి Ms. అనయాన్సీ రోడ్రిగాజ్ కామిజో నేతృత్వం వహించారు.

2. ఎఫ్‌వోసీ సందర్భంగా అభివృద్ధి భాగస్వామ్య ప్రాజెక్టులు, వాణిజ్యం మరియు ఆర్థిక సంబంధాలు, పునరుత్పాదక విద్యుత్, వైద్యం మరియు యోగా సహా ఆరోగ్య రంగం, బయోటెక్నాలజీ, వ్యవసాయం, క్రీడలు, ఆరోగ్యం, శాస్త్ర సాంకేతిక రంగం, ఐసీటీ వంటి రంగాల్లో సహకారంతో పాటు తమ ద్వైపాక్షిక సంబంధాల్లో భాగమైన అన్ని అంశాలను ఇరు పక్షాలు సమగ్రంగా సమీక్షించాయి. ఇరు దేశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు ఐక్యరాజ్య సమితిలో సహకరించుకోవడంపై తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

3. డిప్యుటీ ప్రధాన మంత్రి శ్రీయుత రికార్డో కాబ్రిసాస్, తాత్కాలిక విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీయుత గెరార్డో పెన్యాల్వార్లతో కూడా కార్యదర్శి (తూర్పు) భేటీ అయ్యారు. భారత్, క్యూబా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవడంపై అభిప్రాయాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

4. పర్యటన సందర్భంగా భారత్ నుంచి క్యూబా బియ్యం కొనుగోలు చేసేందుకు వీలుగా 100 మిలియన్ యూరోల స్వల్పకాలిక రుణ ఒప్పందంపై

సంతకాలు చేశారు. అలాగే, భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లవుతున్న సందర్భంగా క్యూబా ప్రభుత్వం పోస్టల్ స్టాంపును విడుదల చేసింది.

5. స్నేహపూర్వకమైన, సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి.

**హవానా**
**జూన్ 27, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.